వన్‌స్టాప్ సెంటర్ తనిఖీ

బాధితులకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తంకుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ స్థానిక ప్రభుత్వ ప్రజా వైద్యశాల ప్రాంగణంలోని వన్ స్టాప్ సెంటర్‌ను తనిఖీ చేశారు. వన్‌స్టాప్ సెంటర్‌లో బాధితులకు అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. సంస్థ నిర్వహిస్తున్న రిజిస్టర్లను తనిఖీ చేశారు. బాధితులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అవసరమైన పక్షంలో న్యాయ సేవాధికార సంస్థలు అందించే ఉచిత న్యాయ సహాయాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటివ్ నిర్మల, ప్యానల్ లాయర్ పి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

'పోలవరం' పరిహారంలో కోత..!

నిర్వాసితుల ఖాతాల్లో పునరావాస పరిహారం జమ

రూ.10 లక్షలు కాకుండా రూ.6.86 లక్షలు మాత్రమే చెల్లింపు

పదేళ్ల క్రితం నిర్ణయించిన పరిహారమే జమ

2017 తర్వాత 18 ఏళ్లు నిండిన యువతకు అన్యాయం

ఇంటి స్ట్రక్చర్ విలువ సొమ్ము పది శాతం కుటుంబాలకే జమ

పరిహారం జమపై ఆనందం ఉన్నా.. కోతపై ఆవేదన

2006కు ముందు సేకరణ భూములకు పరిహారంపై అయోమయం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

పోలవరం నిర్వాసితుల పరిహారం జమలో ప్రభుత్వం కోత పెట్టింది. ఎప్పుడో 2015లో నిర్ణయించిన ప్యాకేజీ సొమ్మునే జమచేస్తోంది. గత ప్రభుత్వం ప్రకటించిన రూ.పది లక్షల పునరావాస ప్యాకేజీ పరిహారాన్ని జమచేయకపోవడంతో నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరిగే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం పరిహారం సొమ్ము జమ చేస్తుండడంపై నిర్వాసితుల్లో సంతోషం వ్యక్తమవుతోంది. గత ప్రభుత్వం ప్రకటించిన రూ.పది లక్షల పరిహారం ఇవ్వకపోవడంపై ఆవేదన వ్యక్తమవుతోంది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి 41.15 కాంటూరు పరిధిలో ముంపునకు గురయ్యే గ్రామాల్లోని కుటుంబాలకు శుక్రవారం పునరావాస పరిహారం సొమ్ము జమవుతోంది. దీంతో నిర్వాసితులంతా బ్యాంకులకు వెళ్లి తమ ఖాతాలో ఎంత సొమ్ము జమ అవుతుందో

పరిశీలన చేసుకునేందుకు క్యూకట్టారు. పరిహారం సొమ్ము జమవుతోందని తెలియడంతో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో కోలాహలం నెలకొంది. పోలవరం ప్రాజెక్టు 41.15 కాంటూరు పరిధిలో కుక్కునూరు మండలంలో బోనగిరి, చీరవల్లి, దామరచర్ల, గొమ్ముగూడెం, గంపనపెల్లి, కివ్వాక, కుక్కునూరు, రామచంద్రపురం సీతారామపురం మొత్తం ఎనిమిది గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో మూడువేల కుటుంబాల వరకూ ఉన్నాయి. వేలేరుపాడు మండలంలో 4.15 కాంటూరు పరిధిలో ముంపునకు గురవుతున్న గ్రామాల్లో రుద్రంకోట, తాట్కూరుగొమ్ము, వేలేరుపాడు, రేపాకగొమ్మి, కన్నాయిగుట్ట, శ్రీరాంపురం, పూచిగొంది, నాళ్లవరంకాలనీ, నాళ్లవరం, నాగులగూడెం, కొయిదా, కట్కూరు, కన్నాయిగుట్ట, జగన్నాథపురం, చిగురుమామిడి, బుర్రెడ్డిగూడెం మొత్తం 17 గ్రామాలు ఉండగా మొత్తం 4,084 కుటుంబాలు ఉన్నాయి. ముంపు గ్రామాలకు సంబంధించి 2015లో అప్పటి టిడిపి ప్రభుత్వం ప్యాకేజీని నిర్దేశించింది. గిరిజనులకు పునరావాస ప్యాకేజీ రూ.6.86 లక్షలు, గిరిజనేతరులకు రూ.6.36 లక్షల చొప్పున ప్రకటించింది. అప్పటి ప్రభుత్వం ప్యాకేజీ ప్రకటించిందే తప్ప పరిహారం మాత్రం జమచేయలేదు. ఇంతలో 2019 ఎన్నికలు వచ్చాయి. తాము అధికారంలోకి వస్తే పోలవరం నిర్వాసితుల పునరావాస ప్యాకేజీ రూ.పది లక్షలు ఇస్తామని, 2006కు ముందు సేకరించిన భూములకు రూ.ఐదు లక్షల చొప్పున పరిహారం ఇస్తామని వైసిపి ప్రకటించింది. ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో నిర్వాసితులకు పరిహారం జమచేయకుండా కాలయాపన చేసింది. పోలవరం ప్రాజెక్టు కాఫర్‌డ్యాం పూర్తికావడంతో గోదావరి చిన్నపాటి వరదకు సైతం కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో చాలా గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి. దీంతో తమకు పరిహారం ఇస్తే గ్రామాలను ఖాళీ చేస్తామని అక్కడి నిర్వాసితులు ఎప్పటినుంచో కోరుతున్నా పాలకులు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికాంలోకి వచ్చాక పోలవరం ప్రాజెక్టు పనులు వేగం పుంజుకున్నాయి. దీంతో 41.15 కాంటూరు పరిధిలో గ్రామాలను ఖాళీ చేయించాల్సి ఉంది. దీంతో నిర్వాసితులకు పరిహారం జమచేయడం ప్రారంభించింది.

రూ.పది లక్షల పరిహారం మాటంటేటి?

ప్రభుత్వం ఇప్పుడు జమచేస్తున్న పరిహారం 2015లో నిర్ణయించింది. దాదాపు పదేళ్లు గడిచిపోయింది. అప్పట్లో విలువ బట్టి ఈ పరిహారం నిర్ణయించారు. తర్వాత వైసిపి ప్రభుత్వం పరిహారం రూ.పది లక్షలు ఇస్తామని చెప్పింది. రూ.పది లక్షల చొప్పున పరిహారం ఇస్తేనే నిర్వాసితులకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుంది. ప్రభుత్వం మాత్రం అందుకు విరుద్ధంగా పాత ప్యాకేజీ రూ.6.86 లక్షలు మాత్రమే జమచేస్తోంది. తాము హామీ ఇవ్వలేదంటూ తప్పించుకునే విధంగా వ్యవహరిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పరిహారం జమపై నిర్వాసితుల్లో ఆనందం వ్యక్తమవుతున్నా రూ.పది లక్షల పరిహారం జమచేయకపోవడంపై తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. అంతేకాకుండా 2017కు ముందు 18 ఏళ్లు నిండిన వారికి మాత్రమే పునరావాస పరిహారం జమచేస్తున్నట్లు చెబుతున్నారు. పదేళ్ల కాలంలో 18 ఏళ్లు నిండిన వారు చాలా మంది ఉన్నారు. వాళ్లకు పరిహారం విషయంలో అన్యాయం జరుగుతున్న పరిస్థితి నెలకొంది. పరిహారం జమవుతుండడంతో ఇంటి స్ట్రక్చర్ విలువ జమసొమ్ములపై నిర్వాసితుల్లో చర్చ నడుస్తోంది. ఇప్పటివరకూ పది శాతం కుటుంబాలకు ఇంటి స్ట్రక్చర్ సొమ్ములు జమైనట్లు చెబుతున్నారు. పూర్తిస్థాయిలో స్ట్రక్చర్ సొమ్ములు జమచేస్తారో లేదో చూడాల్సి ఉంది. శుక్రవారం సాయంత్రానికి చాలా కుటుంబాలకు పరిహారం సొమ్ము జమైంది. మిగిలిన వారికి జమవుతూ ఉండడంతో శనివారానికి అందరికీ జమయ్యే అవకాశం కనిపిస్తోంది. 2006కు ముందు సేకరించిన భూములకు పరిహారం ఇవ్వాలని నిర్వాసితులు కోరుతున్నారు. .

రెడ్డిగణపవరంలో.. 'పెసా'చిచ్చు..!

నిర్వాసిత గ్రామాలకు, స్థానికులకు ఒక్కటే 'పెసా' కమిటీపై అభ్యంతరాలు

ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పడిన గ్రామాలను కలపడంపై వ్యతిరేకత

రెడ్డిగణపవరానికి ప్రత్యేకంగా పెసా కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్

అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్న గ్రామస్తులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

బుట్టాయగూడెం మండలం రెడ్డిగణపవరంలో 'పెసా' (పంచాయతీరాజ్ ఎక్స్‌టెన్షన్ షెడ్యూల్ ఏరియా) కమిటీ ఏర్పాటుపై చిచ్చు రేగుతోంది. పెసా కమిటీ ఏర్పాటుపై అధికారులు వ్యవహరిస్తున్న తీరును గ్రామంలోని గిరిజనులు తప్పుబడుతున్నారు. రెడ్డిగణపవరం గ్రామానికి సంబంధించిన గిరిజనులకు ప్రత్యేకంగా పెసా కమిటీ ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నారు. ఈ నెల ఏడో తేదీన జరగనున్న ఎన్నికలకు సంబంధించి వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రెడ్డిగణపవరానికి ప్రత్యేక పెసా కమిటీని ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ అలాకాకుండా పోలవరం మండలం నుంచి వచ్చిన నిర్వాసిత గ్రామాలను సైతం కలిపి కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు ప్రకటించారు. పోలవరం మండలం నుంచి తల్లవరం, తెల్లదిబ్బలు, తూటికుంట, పైడాకుల మామిడి, పల్లపూరు, ములగాల గూడెం మొత్తం ఆరు గ్రామాల వరకూ ఇక్కడికి వచ్చాయి. ఈ ఆరు గ్రామాలకు ప్రత్యేక కాలనీలు నిర్మించారు. ఈ గ్రామాలు రెడ్డిగణపవరం పంచాయతీలో విలీనం కాలేదు. పంచాయతీ ఎన్నికలు సైతం ఈ గ్రామాలకు ప్రత్యేకంగా జరిగాయి. కానీ ఈ గ్రామాలకు సంబంధించిన పారిశుధ్యం వంటి పనులకు సంబంధించి మాత్రం రెడ్డిగణపవరం పంచాయతీ చేస్తోంది. తమకు ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని నిర్వాసిత కాలనీ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. అలాంటప్పుడు అధికారికంగా విలీనంకాని గ్రామాలను రెడ్డిగణపవరంలో కలిపి పెసా కమిటీ ఏర్పాటు చేయడం ఏంటంటూ అక్కడి గిరిజనులు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా పెసా కమిటీ ఏర్పాటు చేయాలని చూస్తున్న ఈ గ్రామాలకు సంబంధించి 2,136 వరకూ జనాభా ఉన్నారు. ఇంతమంది జనాభాతో ఒకే పెసా కమిటీ ఏర్పాటు చేయడం ఏమాత్రమూ మంచిదికాదు. అంతేకాకుండా నిర్వాసిత గ్రామాల ప్రజల సమస్యలు వేరు.. స్థానిక గిరిజనుల సమస్యలు వేరుగా ఉన్నాయి. నిర్వాసిత గ్రామాల ప్రజలకు ఆర్‌అండ్‌ఆర్, నిర్వాసిత కాలనీల్లో సమస్యలు వంటివి అనేకం ఉన్నాయి. స్థానిక గిరిజనులకు ఎల్‌టిఆర్ భూముల సమస్యలవంటివి ఉన్నాయి. ఎల్‌టిఆర్ భూములకు సంబంధించి తీర్మానాలు చేసేటప్పుడు రెండు గ్రామాల ప్రజలకు బేధాభిప్రాయాలు వచ్చే అవకాశం ఉంది. దీంతో గిరిజనుల మధ్య ఘర్షణలు జరిగే పరిస్థితి ఏర్పడనుంది. కాబట్టి పెసా కమిటీలు విడివిడిగా ఏర్పాటు చేయాలని రెడ్డిగణపవరం గిరిజనులు కోరుతున్నారు. ఒక్కసారి పెసా కమిటీ ఏర్పాటు జరిగితే మళ్లీ మార్పుచేయడం కుదరదు. ఇప్పుడు మార్పుచేసి గెజిట్ విడుదల చేయాలని అక్కడి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఐటిడిఎ అధికారులు రెడ్డిగణపవరం పెసా కమిటీ ఏర్పాటుపై తగు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. గిరిజనుల మధ్య తగువులు రాకుండా నిర్ణయం తీసుకుని ముందుకు సాగితే భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుంది.

హక్కుల పరిరక్షణ కోసం.. పోరాటాలు ఉధృతం

వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తులతో కలిసి ఐక్య ఉద్యమాలు

సిపిఎం 26వ జిల్లా మహాసభ ప్రారంభం సందర్భంగా బహిరంగ సభలో నేతలు

తొలిరోజు భారీ ప్రజా ప్రదర్శన, నినాదాలతో మార్మోగిన రెండో బార్డోలి భీమవరం

ఆకట్టుకున్న కళా రూపాలు

భారీ ప్రదర్శన చేస్తున్న సిపిఎం నేతలు

రెండో బార్డోలిగా పేరొందిన భీమవరంలో సిపిఎం 26వ జిల్లా మహాసభ ఉత్సాహపూరిత వాతావరణంలో చైతన్య స్ఫూర్తితో అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. మహాసభ సందర్భంగా కొత్త బస్టాండ్ కేశవరావు హైస్కూల్ నుంచి పాత బస్టాండ్ వరకూ నిర్వహించిన మహా ప్రజా ప్రదర్శన, బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో పార్టీ శ్రేణులు తరలొచ్చాయి. డప్పు వాయిద్యాలు, కళారూపాలు, నృత్యాలు, కోలాటాలు చేస్తూ ఉత్సాహంగా కదిలారు. అల్లూరి నామస్మరణ దారి పొడవునా మార్మోగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేసిన నినాదాలతో పట్టణం హోరెత్తింది. బహిరంగ సభ ప్రాంతం అల్లూరి సీతారామరాజు ప్రాంగణం కళకళలాడింది. అరుణ పతాకాల రెపరెపలతో ఆ ప్రాంతంతోపాటు భీమవరం ఎరుపెక్కింది.

ప్రజాశక్తి - భీమవరం

భీమవరంలో సిపిఎం 26వ జిల్లా మహాసభ శుక్రవారం ప్రారంభమైంది. తొలిరోజు నిర్వహించిన ప్రదర్శన, బహిరంగ సభకు సిపిఎం శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, వివిధ రంగాల ఉద్యోగులు, కార్మికులు, స్కీమ్ వర్కర్లు, రైతులు, కౌలురైతులు, వ్యవసాయ కార్మికులు, సామాన్య ప్రజానీకం వేలాదిగా తరలొచ్చారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ వద్ద ఉన్న కేశవరావు హైస్కూల్ నుంచి భారీ ప్రజా ప్రదర్శన నిర్వహించారు. సిపిఎం భారీ పతకాలతో అగ్రనేతలు వి.ఉమామహేశ్వరరావు, మంతెన సీతారాం, జిల్లా కార్యదర్శి బి.బలరాం, ఇతర నేతలు ప్రదర్శనలో అగ్రభాగాన ముందు వరుసలో ఉండగా వారి వెనకాల ముఖ్యనేతలు మహిళా నేతలు, కార్మికులు జెండాలతో ప్రదర్శనలో ముందుకు సాగారు. 26వ మహాసభ సభ సూచికగా 26 సిపిఎం పతాకాలతో ప్రదర్శనలో ముందువరుసలో ఉన్నారు. డిజె శబ్దాలు, తీన్మార్ వాయిద్యాలు, కళారూపాల ప్రదర్శనలతోపాటు కార్మికులు నృత్యాలు చేసుకుంటూ ముందుకు సాగారు. ఉండి బిసి కాలనీ, ఆకివీడు స్టేషన్ రోడ్డుకు చెందిన బాలబాలికలు, ఆచంటకు చెందిన మహిళలు ప్రదర్శించిన కోలాటం అందర్నీ ఆకర్షించాయి. ప్రదర్శనలో దారి పొడవునా చిన్నారులు, మహిళలు కోలాటం చేస్తూ ఉత్సాహంగా కదిలారు. కొత్త బస్టాండ్ కేశవరావు హైస్కూల్ నుంచి ప్రారంభమైన ఈ ప్రదర్శన అన్నపూర్ణ థియేటర్ రోడ్డు, పోలీసుబొమ్మ సెంటర్, ప్రకాశం చౌక్, అంబేద్కర్ సెంటర్, బాంబే స్వీట్ సెంటర్, వెంకటేశ్వరస్వామి గుడిసెంటర్, గాంధీచౌక్ మీదుగా పాత బస్టాండ్ వద్ద అల్లూరి సీతారామరాజు ప్రాంగణం వరకూ సాగింది. దీంతో పట్టణమంతా ఎరుపుమయమైంది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించాలని, ప్రాణత్యాగాల ఫలితంగా సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంటును పరిరక్షించాలని, పోలవరం నిర్వాసితులను ఆదుకోవాలని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, కాలుష్యాన్ని అరికట్టాలని, ఉపాధి అవకాశాలు కల్పించాలని, ధాన్యంతోపాటు అన్ని పంటలకూ మద్దతు ధర కల్పించాలని, దళితులు, బలహీన వర్గాలు, మహిళలపై దాడులు అరికట్టాలని, అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలు ఖండించాలని, పార్లమెంట్‌లో అల్లూరి సీతారామరాజు విగ్రహం పెట్టాలని, అధిక ధరలు అరికట్టాలని, ఆక్వా రైతులను ఆదుకోవాలని, పేదల ఇళ్ల తొలగింపు ఆపాలని, పేదలకు మూడు సెంట్ల ఇంటి స్థలం, రూ.5 లక్షల ఇంటి రుణం ఇవ్వాలంటూ ప్రదర్శకుల నినాదాలతో పట్టణం హోరెత్తింది.

హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాల ఉధృతం..

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో హక్కులు హరించుకుపోతున్నాయని, ఈ నేపథ్యంలో హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాలు మరింత ఉధృతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. పాత బస్టాండ్ వద్ద అల్లూరి సీతారామరాజు ప్రాంగణంలో జరిగిన బహిరంగ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అధ్యక్షత వహించారు. ముఖ్యవక్త ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సెంటు భూమి లేక పేదలు నానా ఇబ్బందులు పడుతుంటే కూటమి ప్రభుత్వం అత్యంత తక్కువ లీజుకు ఐదు లక్షల ఎకరాల భూమిని అదానీకి కట్టబెట్టేందుకు నిర్ణయం తీసుకోవడం సిగ్గుచేటన్నారు. భీమవరంలో తొమ్మిది వేల టిడ్కో ఇళ్లు ఉన్నాయని, వీటిని నేటికీ పేదలకు కేటాయించలేదని అన్నారు. వేలకు వేలు అద్దెలు చెల్లించి లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాకు చెందిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా మూడేళ్లపాటు ఉద్యమం సాగించి స్వాతంత్రోద్యమంలో కీలక భూమిక పోషించారన్నారు. అల్లూరిలా స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న బిజెపి నేతలు ఎవరన్నా ఉన్నారా ప్రశ్నించారు. సనాతన ధర్మం కోసం మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌కు దాని గురించి తెలుసా అని ప్రశ్నించారు.

మహాసభలో అభివాదం చేస్తున్న నేతలు

వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తులతో కలిసి ఐక్య ఉద్యమాలు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం

రానున్న రోజుల్లో జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తులతో కలిసి ఐక్య ఉద్యమాలు విస్తృతం చేయనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం నవరత్నాల పేరుతో డబ్బులు పంచిందని, కానీ ఎవరిని అడిగినా అసంతృప్తిగానే మాట్లాడేవారని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సూపర్ సిక్స్ అని అధికారంలోకొచ్చాక బాదుడే బాదుడు ప్రారంభించిందని విమర్శించారు.

అల్లూరి స్ఫూర్తితో ఉద్యమాలు..

సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం

రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధన, విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అల్లూరి స్ఫూర్తితో భీమవరం నుంచే పెద్దఎత్తున ఉద్యమం చేపట్టనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం తెలిపారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా పెద్దఎత్తున నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడి ప్రాణ త్యాగం చేసిన అల్లూరికి తగిన ప్రాధాన్యత ఇవ్వడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లూరి విగ్రహాన్ని పార్లమెంట్లో పెట్టాలని డిమాండ్ చేశారు. చించినాడ బ్రిడ్జికి, ఆక్వా యూనివర్సిటీకి అల్లూరి పేరు పెట్టాలని కోరారు. పాత బస్టాండ్ వద్ద ఉన్న స్థలంలో అల్లూరి మెమోరియల్ నాలుగు అంతస్తుల భవనాన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. సభకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.వాసుదేవరావు స్వాగతం పలుకగా, డి.కళ్యాణి వందన సమర్పణ చేశారు. ఈ బహిరంగ సభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్, చింతకాయల బాబూరావు, కేతా గోపాలన్, కౌరు పెద్దిరాజు, పివి.ప్రతాప్, కర్రి నాగేశ్వరరావు, సీనియర్ నేతలు కె.రాజా రామ్మోహన్‌రాయ్, పి.పూర్ణ, జుత్తిగ నరసింహమూర్తి, మాజీ ఎంఎల్ఎ దిగుపాటి రాజగోపాల్ పాల్గొన్నారు.

సమ్మెకాలపు హామీలు అమలు చేయాలి

సిఐటియు ఆధ్వర్యాన మున్సిపల్ కార్మికుల ధర్నాలు

ఏలూరులో ఆందోళన చేస్తున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

సమ్మె కాలపు హామీలను అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులు ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద పెద్దఎత్తున శుక్రవారం ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 12వ పిఆర్‌సి, మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని, ఇంజినీరింగ్ కార్మికులకు జిఒ 36 ప్రకారం కనీస వేతనం రూ.21 వేలు వ్వాలని, స్కూల్ స్వీపర్లు, శానిటేషన్ వర్కర్లకు జిఒ 7 ప్రకారం రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.లింగరాజు, డిఎన్‌విడి.ప్రసాద్, ఏలూరు నగరపాలక సంస్థ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అధ్యక్షులు లావేటి కృష్ణారావు, ఎ.జానుబాబు, ఇంజినీరింగ్ విభాగం అధ్యక్షులు వినుకొండ రమేష్, శానిటేషన్ విభాగం నాయకులు బండి భవాని, ఎన్.నాగమణి, స్కూల్ స్వీపర్స్ విభాగం అధ్యక్షులు దుర్గ, గౌసియా మాట్లాడారు. ఈ ధర్నా కార్యక్రమానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి.సోమయ్య అధ్యక్షత వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎ.భానుప్రతాప్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమానికి కానూరు సత్యనారాయణ, జి.రాజు, ఆంతోని, కృష్ణవేణి సామ్రాజ్యం, మేతర పాప, మరియమ్మ, దుర్గ నాయకత్వం వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గోపీ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు అయినపర్తి మాధవ సంఘీభావం తెలిపారు.

నూజివీడు టౌన్ : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద శుక్రవారం తెల్లవారుజామున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ప్రధాన కార్యదర్శి జి.రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు జయలక్ష్మి, రజిని, రాధ, భారతి, భవాని, గౌరీ, రంగమ్మ, గోవిందు, ఏడుకొండలు, గాంధీ, పద్మ, గంగాధర్, ఏసుబాబు, శోభన్‌బాబు, సాయి, జయరాం పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం మున్సిపల్ కార్యాలయం వద్ద ఉదయం ఐదు గంటలకు పారిశుధ్య కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బి.బాలరాజు మాట్లాడారు. ఎన్నికల ముందు మున్సిపల్ వర్కర్లు 16 రోజుల సమ్మె చేయగా ప్రభుత్వం చర్చలు జరిపి హామీలు ఇచ్చిందని, ఆ హామీలు వెంటనే అమలు చేయాలని, దానికి వెంటనే జిఒ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

చింతలపూడి : మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌విఎస్.నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. ఈ ధర్నాకు సిపిఎం మండల కన్వీనర్ పి.పాండురంగారావు, ఎస్.సూర్యకుమార్ సంఘీభావం తెలిపారు

రైతాంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి

రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

జిల్లాలోని రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం దశల వారీ ఉద్యమం చేపట్టాలని రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం పిలుపునిచ్చింది. రైతు ఆత్మహత్యల నివారణకు చర్యలు చేపట్టాలని, అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం అందించాలని, కౌలు రైతులకు పంటలు ఇవ్వాలని సమావేశం డిమాండ్ చేసింది. శుక్రవారం పవర్‌పేటలోని అన్నె భవనంలో రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలోని పలు రైతాంగ సమస్యలు చర్చించి తీర్మానాలు ఆమోదించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ రైతాంగ ఆత్మహత్యలకు ప్రభుత్వాల విధానాలే కారణమని విమర్శించారు. అన్నదాతల ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని కోరారు. పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారాన్ని ప్రయివేటీకరించాలనే ప్రయత్నాలు ఆపాలన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం, తాడిపూడి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి మెట్ట ప్రాంత రైతులకు సాగునీరు అందించాలన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా చేపడుతున్న ఉద్యమంలో రైతులంతా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు, జిల్లా సహాయ కార్యదర్శి సిరిబత్తుల సీతారామయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఘంటా పాపారావు, గుర్రం రాంబాబు, బోయపాటి గోవర్ధనరావు పాల్గొన్నారు.

రూ.34 లక్షలతో 11 కెవి లైన్ నిర్మాణం

ప్రజాశక్తి - ఉంగుటూరు

రీవాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్‌డిఎస్ఎస్) కింద రూ.34 లక్షలతో చేబ్రోలు సబ్‌స్టేషన్ నుంచి నారాయణపురం, టూరింగుపేట, ఎన్‌టిఆర్, వైఎస్ఆర్ కాలనీ గృహ విద్యుత్ సర్వీసుల కోసం కొత్తగా స్తంభాలు పాతి లైన్ లాగుతున్నారు. ఇప్పటివరకు చేబ్రోలు ఫీడర్‌పైన ఈ గ్రామాలకు విద్యుత్ సరఫరా చేస్తున్నారు. చేబ్రోలులో ఎల్‌సి తీసుకుంటే ఆ గ్రామంతో పాటు నారాయణపురంలో మొత్తం విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. దీంతో వినియోగదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని కొత్తగా లైను మార్గం నిర్మించి ప్రత్యేకంగా ఫీడర్‌ను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు వెల్లడించారు. ఈ మార్గం పూర్తయితే నిరంతర విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఇబ్బంది ఉండదని వినియోగదారులు, తమకు పనిభారం తగ్గుతుందని లైన్‌మెన్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

5న టెన్నికాయిట్ జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి నూజివీడు టౌన్

శ్రీకాకుళం జిల్లా పలాస పట్టణంలో ఈ నెల 11, 12 తేదీల్లో జరిగే రాష్ట్ర జూనియర్ బాల బాలికల టెన్నికాయిట్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి కృష్ణా జిల్లా జట్ల ఎంపిక ఈ నెల 5వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు నూజివీడు ఎస్ఆర్ఆర్ జెడ్‌పి బాలుర హై స్కూల్‌లో నిర్వహించనున్నట్లు కృష్ణా జిల్లా సెక్రటరీ డి.సూర్యనారాయణ తెలిపారు. వివరాలకు ఎన్.భాస్కర్ 7989877355, 9440696797 సంప్రదించాలని తెలిపారు.

యుటిఎఫ్ ఆధ్వర్యాన స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - ముసునూరు

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అత్యంత అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను రమణక్కపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అందించినట్లు యుటిఎఫ్ అధ్యక్షులు జి.పద్మకిషోర్, ప్రధాన కార్యదర్శి గుడిమేళ్ల రాంబాబు తెలిపారు. మండలంలోని పలు పాఠశాలల్లో చదువుతున్న సుమారు 60 మంది విద్యార్థులకు రూ.ఆరు వేలు విలువైన ఈ మెటీరియల్ విశ్రాంత ఉపాధ్యాయుడు అమ్ముల సుధాకరరావు బహుకరించారు. ఆయన సతీమణి అమ్ముల రాజేశ్వరి జ్ఞాపకార్థం ఈ సేవ చేసినందుకు మండల శాఖ అధ్యక్షులు పద్మ కిషోర్, ప్రధాన కార్యదర్శి గుడిమళ్ల రాంబాబు,జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కాసాని గాంగేయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పివిఎస్.రామకృష్ణ, మండల కోశాధికారి నారాయణ, కార్యదర్శి రాజశేఖర్, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అట్లూరి ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

వంట సామగ్రిని అందిస్తున్న విక్టర్‌బాబు

అగ్ని ప్రమాద బాధితులకు అట్లూరి ఛారిటబుల్ ట్రస్టు ద్వారా సహాయ, సహకారాలు అందజేయడం ఎంతో అభినంద నీయమని టిడిపి నాయకులు ఆగిరిపల్లి గ్రామ ప్రముఖులు చవటపల్లి విక్టర్‌బాబు అన్నారు. ఆగిరిపల్లికి చెందిన చిట్టిపోతుల రవి పూరిల్లు ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోవడంతో సదరు కుటుంబానికి అట్లూరి ఛారిటబుల్ ట్రస్టు తరఫున ట్రస్టు ఛైర్మన్ అట్లూరి వెంకట రవీంద్ర వితరణగా అందించిన 25 కేజీల బియ్యం, రూ.రెండు వేల నగదు, వంట సామగ్రి, కుటుంబ సభ్యులు ఐదుగురికి రెండేసి జతల చొప్పున నూతన వస్త్రాలను విక్టర్‌బాబు అందించారు. ఈ కార్యక్రమంలో కెపి.రాజబాబు, పివి.నాగరాజు, వడ్డీ భాగ్యప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

గత వైసిపి ప్రభుత్వ అరాచక పాలనతో నియోజకవర్గంలో తిష్టవేసిన ప్రజాసమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం చేస్తున్నానని ఏలూరు ఎంఎల్ఎ బడేటి చంటి అన్నారు. ఏలూరులోని ఎంఎల్ఎకు వినతులందించేందుకు క్యాంపు కార్యాలయానికి శుక్రవారం ప్రజలు అధికంగా వచ్చారు. తనను కలిసేందుకు వచ్చిన వారిని వారి సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్ఎంఆర్ పెదబాబు, టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతిరావు, పూజారి నిరంజన్, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

ఆసుపత్రుల్లో ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర కీలకం

ఏలూరు సిటీ:ఆసుపత్రుల్లో ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర చాలా కీలకమని, వారు చేసే పరీక్షల ద్వారా రోగి ఏ వ్యాధితో బాధపడుతున్నాడో గుర్తించగలమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మాలిని తెలిపారు. స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ల్యాబ్ టెక్నీషియన్స్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మాలిని మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్స్ అంకితభావంతో పనిచేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఎక్కు వగా రక్త, మూత్ర పరీక్షలు చేసి జిల్లా గ్రేడింగ్‌ను పెంచాలని సూచించారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఎం.నాగేశ్వరరావు, జిల్లా మలేరియా అధికారి పిఎస్.ప్రసాద్, అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవిందరావు, హెల్త్ సూపర్‌వైజర్ నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

నూజివీడులో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నూజివీడు టౌన్:నూజివీడు పట్టణంలోని ఆర్ఆర్.పేటలో టి-10 క్రికెట్ టోర్నమెంట్‌ను మున్సిపల్ టిడిపి ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, ఏడో వార్డు కౌన్సిలర్ యార్లగడ్డ ప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ వరకు టోర్నమెంట్ కొనసాగుతుందన్నారు. టోర్న మెంట్‌లో పాల్గొనే క్రీడాకారులకు వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

నేరాలు - ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - భీమడోలు

అంబరుపేట గ్రామపంచాయతీ పరిధిలోని కొండ్రెడ్డి నగర్ వద్ద 216 నెంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. మృతుడు అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం గుంటపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయదారుడు గుబ్బ తిరుపతి స్వామి (56)గా గుర్తించారు. భీమడోలు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తిరుపతి స్వామి తనకు పరిచయస్తులైన గంట గోవింద్ కుటుంబ సభ్యులతో కలిసి తన సొంత కారులో తిరుమల తిరుపతి యాత్రకు ఈ నెల ఒకటో తేదీన బయలుదేరి వెళ్లారు. అక్కడ కార్యక్రమాలు పూర్తయిన తర్వాత గురువారం రాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం ఐదు గంటల ప్రాంతంలో ఎదురుగా వెళ్తున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో వెనుక వస్తున్న కారు అదుపు తప్పింది. లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తిరుపతి స్వామితో పాటు ఇతర యాత్రికులను చికిత్స కోసం 108లో ఏలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి తిరుపతి స్వామి మృతి చెందాడు. అతని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన భీమడోలు ఎస్ఐ సుధాకర్ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

నాటుసారా స్వాధీనం

ప్రజాశక్తి - ముసునూరు

మండలంలోని చెక్కపల్లి గ్రామంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ వైవిఎన్ఎస్.ఫణికుమార్ సిబ్బందితో కలిసి శుక్రవారం దాడి చేశారు. ఈ దాడిలో మహిళను అరెస్టు చేసి ఆమె వద్ద నుంచి రెండు లీటర్ల నాటుసారాను స్వాధీన చేసుకున్నట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎం.మస్తానయ్య తెలిపారు.

బాలిక ఆత్మహత్య

ఏలూరు స్పోర్ట్స్:ఎనిమిదో తరగతి చదువుతున్న బాలిక ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఏలూరు నగరంలో చోటు చేసుకుంది. ఒకటో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నగరంలోని భావిశెట్టివారిపేట ప్రాంతానికి చెందిన సింహాద్రి ధరణి (13) స్థానికంగా ఓ ప్రయివేట్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతుంది. ధరణి కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతూ దానికి సంబంధించిన మందులను వాడుతుంది. ఈ క్రమంలో శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఇది గమనించిన తల్లిదండ్రులు బాలికను ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే బాలిక మృతి చెందినట్లు ధృవీకరించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఆధునిక భారత సామాజిక విప్లవకారులు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను శుక్రవారం ఉదయం స్థానిక ఆర్ఆర్.పేటలోని బిసి సబ్ ప్లాన్, ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన పోరాట వేదిక జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి కెవిపిఎస్ జిల్లా నాయకులు ఎం.ఇసాక్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్య ద్వారానే సమాజం పురోభివృద్ధి అని నమ్మిన వీర వనిత సావిత్రిబాయి పూలే అని పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు, బిసి జెఎసి నాయకులు గోపాలకృష్ణ అన్నారు.

టి.నరసాపురం : మహిళలు సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఎంఇఒ ఎస్.కళ్యాణి అన్నారు. కృష్ణాపురంలో బంజారా జబర్దంగీ భేరీ సంఘం ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల విద్యాశాఖాధికారిణి ఎస్.కళ్యాణి ఘనంగా సన్మానించారు.

చింతలపూడి : మండలంలోని ప్రజాసంఘాల కార్యాలయం వద్ద సావిత్రి బాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రజాసంఘాల సభ్యులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకులు వరలక్ష్మి మాట్లాడారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతిని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షత వహించి మాట్లాడారు.

భీమడోలు :మండలంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలి మహిళ ఉపాధ్యాయ రాలు సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకుని ఆమె సంస్మరణార్థం కార్యక్రమాలు నిర్వహించినట్లు అన్నేవారి గూడెం ఎంపిపి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మస్తాన్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు చెందిన మహిళా ఉపాధ్యాయులు స్వర్ణలత, విజయకుమారి, దుర్గా ప్రసాదినిలను ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాలలో శుక్ర వారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సత్కరించారు. మహిళా విద్య- సమాజ అభ్యున్నతి అంశంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించిన చిన్నం ప్రియదర్శిని, దాసరి లక్ష్మీదుర్గలకు పాఠశాల యాజమాన్యం ప్రోత్సాహక బహుమతులను అందించారు.

ఏలూరు సిటీ :సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న విగ్రహానికి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ ఛైర్మన్ గంట పద్మశ్రీ ప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళ లర్పించారు.

కలిదిండి : రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంజాబు శ్రీనివాసరావు మట్టగుంటలో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ముసునూరు : మండలంలోని లోపూడి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు ఎం.జ్యోతిప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేశవరెడ్డి, విక్రమ్, చంద్రశేఖర్, మహిళా ఉపాధ్యాయులు మాధవి, కోటేశ్వరమ్మ, పాఠశాల యాజమాన్య కమిటీ వైస్ ఛైర్మన్ పి.శాంతి, సభ్యులు పాల్గొన్నారు. మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు.

ముదినేపల్లి : మహిళల సమానత్వం కోసం, వారి అభ్యున్నతి కోసం ఉద్యమం చేసిన సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని గ్రామ సర్పంచి నిమ్మగడ్డ కేశమ్మ అన్నారు. ముదినేపల్లి గ్రామ సచివాలయం లో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నూజివీడు ఆర్‌జియుకెటిలో టెక్ హ్యాకథాన్

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

ఆర్‌జియుకెటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫేస్-2 యూనివర్సిటీ లెవెల్ టెక్ హ్యాకథాన్ కార్యక్రమం శుక్రవారం నూజివీడు క్యాంపస్‌లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్‌జియుకెటి వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎం.విజయకుమార్, ఇన్వెంటిజ్ సాఫ్ట్‌వేర్ వ్యవస్థాపకులు ఇంద్రజిత్ మన్నె పాల్గొన్నారు. గత నెల 13, 14 తేదీల్లో జరిగిన ఫేస్-1లో ఆర్‌జియుకెటి నాలుగు క్యాంపస్‌ల నుంచి పాల్గొన్న 43 టీమ్‌ల నుంచి షార్ట్ లిస్ట్ చేసిన 13 టీములు ఈ ఈవెంట్‌లో పాల్గొన్నాయి. ఈ నెల నాలుగో తేదీ తుది ప్రదర్శనలు అనంతరం విజేతలను ప్రకటిస్తారు. ఆర్‌జియుకెటి వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎం.విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఆవిష్కరణ, ఆచరణాత్మక సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడంలో ఇటువంటి ఈవెంట్లు ఎంతగానో విద్యార్థులకు ఉపయోగపడతాయన్నారు.

సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి

ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

సిబ్బంది వినతులను స్వీకరించడమే కాకుండా తక్షణమే వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్ అన్నారు. నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం పోలీసు సంక్షేమ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పలువురు సిబ్బంది పాల్గొని తమ తమ వినతలను ఎస్‌పికి అందించారు.

రోడ్ల నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని క్వాలిటీ కంట్రోల్ డిఇ బి.కృష్ణకుమారి సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని పి.అంకంపాలెం పంచాయతీలో రూ.40 లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్లను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణాలు చేపట్టేటప్పుడు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, అప్పుడే ఎక్కువ కాలం మన్నుతాయని చెప్పారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు, కోడిగుడ్లు

ప్రజాశక్తి - దెందులూరు

దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ పుట్టినరోజు వేడుకలు దెందులూరు ఆదిత్య ఫ్యాక్టరీలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పెనుబోయిన మహేష్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంఎల్ఎ చింతమనేని పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు దెందులూరు గ్రామంలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు, కోడిగుడ్లు అందించారు.

తెడ్లంలో రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి - టి.నరసాపురం

భూ సమస్యలు పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ టిఎస్.సాయిబాబా తెలిపారు. మండలంలోని తెడ్లం గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించి రైతులు అందించిన వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వైసిపి జిల్లా సెక్రటరీ ఆర్గనైజేషన్ సభ్యులుగా బుజ్జి, రవికుమార్

ప్రజాశక్తి - ఉంగుటూరు

వైసిపి జిల్లా కమిటీ సెక్రటరీ ఆర్గనైజేషన్ సభ్యులుగా చేబ్రోలుకు చెందిన మాజీ సర్పంచి, మాజీ ఎంపిటిసి సభ్యులు కర్ణం చిన వెంకట రామారావు (బుజ్జి), నల్లమాడుకు చెందిన సీనియర్ నాయకుడు కండెపు రవికుమార్‌లను నియమించారు. వైసిపి అధిష్టానం వెల్లడించిన పదవుల జాబితాలో వీరికి చోటు కల్పించారు. మండలానికి చెందిన ఇద్దరు క్రియాశీలక నాయకులకు సముచిత స్థానం కల్పించడం అభినందనీయమని పార్టీ మండల కన్వీనర్ మరడ వెంకట మంగారావు అన్నారు. తమకు కమిటీ స్థానం కల్పించడంలో సహకరించిన మాజీ ఎంఎల్ఎ పుప్పాల శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన కమిటీకి ఉంగుటూరు ఎంపిపి గంటా శ్రీలక్ష్మి, సొసైటీ మాజీ ఛైర్మన్ పాపారావుబాబ్జి, ఆకుల రాజా, ఎంపిటిసి సభ్యులు, నాయకులు అభినందనలు తెలిపారు.

మోహనసాయికృష్ణతేజ ప్రతిభ

భీమడోలు:రాజమండ్రి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వేదికగా నిర్వహించిన సౌత్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన భీమడోలు శ్రీవెంకటేశ్వర కళాశాలకు చెందిన తృతీయ సంవత్సరం బిఎస్‌సి విద్యార్థి అయితం మోహనసాయికృష్ణతేజ జాతీయ స్థాయి విశ్వవిద్యాలయల క్రికెట్ పోటీలకు ఇటీవల ముగిసిన టోర్నమెంట్ ప్రతినిధిగా పాల్గొన్ననున్నాడని కళాశాల ప్రధానాచార్యులు బొమ్ము రవికుమార్ తెలిపారు. ఆల్‌రౌండర్‌గా పోటీల్లో పాల్గొంటాడని చెప్పారు. ఈ మేరకు కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన కృష్ణతేజను కళాశాల యజమాన్యం సత్కరించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రధాన ఆచార్యులు మాట్లాడుతూ కృష్ణతేజ గతేడాది ఢిల్లీ వేదికగా నిర్వహించిన ప్రొ క్రికెట్ ఛాంపియన్‌షిప్ అండర్-19 విభాగంలో జట్టు సభ్యునిగా పాల్గొన్నారన్నారు. ఇదేవిధంగా వేదికగా చెన్నైలోని హిందుస్థాన్ యూనివర్సిటీ వేదికగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం జట్టు సభ్యునిగా పోటీల్లో పాల్గొన్నారన్నారు.

అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

అంబేద్కర్‌పై పార్లమెంట్ సాక్షిగా అనుచిత వాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి చాకిరి శివనాగరాజు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని అడవినెక్కలం అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సత్తు కోటేశ్వరరావు, ముత్యా నరేష్, నెక్కలపు శివశంకర్, దారం పిచ్చియ్య, జె.శామ్యూల్, సురేష్ పాల్గొన్నారు.

పెసా కమిటీ ఎన్నికల అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి - పోలవరం

పీసా కమిటీ ఎన్నికల అధికారుల శిక్షణా కార్యక్రమం గురవారం పోలవరం తహశీల్దార్ సాయిరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 35 హెబిటేషన్లకు సంబంధించి తొమ్మిది మంది పీసా కమిటీ ఎన్నికల అధికారులకు ఎన్నికల నిర్వహణ, నిర్వహణా ప్రణాళికలు, ప్రవర్తనా నియమావళి అంశాలపై అవగాహన కల్పించారు.

జీలుగుమిల్లి :త్వరలో జరగబోవు పీసా కమిటీ ఎన్నికలను నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని ఇన్‌ఛార్జి తహశీల్దార్ కె.స్లీవజోజి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. ఎంపిడిఒ కార్యాలయంలో పీసా ఎన్నికలకు సంబంధించి అధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ప్లాంటేషన్లలో మొక్కల ఎదుగుదలకు కృషి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

అటవీ శాఖ ప్లాంటేషన్‌లలో మొక్కల ఎదుగుదలకు కృషి చేయనున్నట్లు సబ్ డిఎఫ్ఒ వెంకట సుబ్బయ్య తెలిపారు. మండలంలోని కామయ్యపాలెం బీట్ పరిధిలోని రాచన్నగూడెం అటవీ ప్రాంతంలో రెండేళ్ల క్రితం నాటిన అటవీ శాఖ ప్లాంటేషన్‌లను క్షేత్రస్థాయిలో తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీశాఖ పరిధిలో ఉన్న ప్లాంటేషన్లను వృద్ధి చేసి అటవీ శాఖను విస్తరింప చేయాలన్నారు. నూతన ప్లాంటేషన్‌లు వేయడానికి గల అటవీ శాఖ భూములను పరిశీలించారు.

ఆర్‌టిసి డిపో వద్ద కార్మికుల ఆందోళన

నూజివీడు టౌన్:ఆర్‌టిసి డ్రైవర్ దాసును అక్రమంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం నూజివీడు ఆర్‌టిసి డిపో వద్ద కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ డిపో సెక్రటరీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ బెంగళూరులో మద్యం తాగి ప్రయాణికుడు బస్సు నుంచి జారిపడి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందగా నియమనిబంధనలకు విరుద్ధంగా నూజివీడు ఆర్‌టిసి డిపో మేనేజర్ ఆర్‌టిసి డ్రైవర్‌ను సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్ దాసును వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గ్రామీణ రహదారుల అభివృద్ధికి కృషి

జీలుగుమిల్లి :గ్రామీణ రహదారుల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు చెప్పారు. జీలుగుమిల్లి నుంచి పి.రాజవరం వెళ్లే రహదారికి ఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుంచి రూ.70 లక్షలతో సిసి రోడ్ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామీణ రహదారుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

మహిళా కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

మహిళా కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగాయని, వారికి పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించామని ఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్ తెలిపారు. నగరంలోని జిల్లా పోలీసు మైదానంలో గత నాలుగు రోజులుగా పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు ఎస్‌పి సారథ్యంలో నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా మహిళ అభ్యర్థులకు శుక్రవారం, శనివారం ఫిజికల్ పరీక్షలు నిర్వహించేందుకు రంగం సిద్ధం చేశారు. అందులో భాగంగా శుక్రవారం కేవలం మహిళ అభ్యర్థుల కోసం ఫిజికల్ టెస్టులు నిర్వహించారు. ఈ టెస్టుల్లో మహిళా అభ్యర్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శుక్రవారం ఫిజికల్ టెస్ట్‌లకు 490 మంది మహిళ అభ్యర్థులకు హాల్ టికెట్లు మంజూరు చేయగా వారిలో 102 మంది మాత్రమే అర్హత సాధించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ మహిళా అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామన్నారు.

పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి - భీమడోలు

పొలసానిపల్లి గ్రామపంచాయతీని ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని గ్రామ సర్పంచి షేక్ రహీమా బేగం హసేన కోరారు. పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యదర్శి విజయరామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం చట్టబద్ధ గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా అంబటి దేవినాగేంద్రప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచి గ్రామ పరిధిలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. వివిధ శాఖల అధికారులతో సమీక్షను చేపట్టారు. అంతకుముందు జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి సత్కరించారు. అనంతరం ఎనిమిదో వార్డులో చేపట్టిన పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, డ్రెయినేజీ వ్యవస్థ క్రమబద్ధీకరణ, మురుగు కాలువ మీదుగా స్థానికుల రాకపోకలకు అనువుగా రోడ్డు నిర్మాణం, తాగునీటి బోరు ఆధునీకరణ కార్యక్రమాలను పరిశీలించారు. .

దావా సమన్లు

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE AT GUNTUR
O.S.NO. 211/2014

Between:
Mudigonda Srinivasa Rao ... Plaintiff
And
M/s Viswas Real Estate & Infrastructure India Ltd.,, Rep. by its Mg. Director K.Satyanarayana and others ..Defendants
To,
D-47: Shaik Habibunnisha
W/o Hussaian Vali, Door No.7D-2-10/2, Picchgunta, Near Everst School, Thrupu Veedhi, West Godavari.
D-83: Guthula Vara Prasad, S/o.Gandhi, R/o.Door No.19-5, Main Road, Mogilthuru, West Godavari Dist

పై నెంబరు దావాలో ప్రతివాదికి సమన్లు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన ప్రతివాది ది.09-01-2025 న ఉ॥గం॥10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది: 09-01-2025

యడ్లపల్లి కోటేశ్వరరావు, వాది తరపు అడ్వకేట్, 2/18, బ్రాడీపేట, గుంటూరు సెల్: 9397107449

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి. నెం: 81/2023
ఇన్
ఓ.ఎస్. నెం: 323/2022

యడ్లపల్లి సుబ్బారావు .... డి.హెచ్.ఆర్
వర్సెస్
తమన్న వెంకటమహాలక్ష్మి ..... జె.డి.ఆర్
టు,
జె.డి.ఆర్:
తమన్న వెంకటమహాలక్ష్మి, భర్త: నగేష్
H.O. పిహెచ్‌సి సెంటర్
ప్రస్తుతం నివాసం: తాడిమల్ల (గ్రామము)
నిడదవోలు మండలం, పచ్చిమ గోదావరి జిల్లా.

ఈ నెంబరు డి.హెచ్.ఆర్. నీ తాలూకు జీతమును జప్తు చేసి ఈ నెంబరు డిక్రీ బాకీలోనికి వసూలు ఇప్పించవలసినదిగా కోరుతూ ఈ ఇ.పి.ని దాఖలు చేసియున్నారు. ఇందుకు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో 20-01-2025వ తేదీ ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయముగా కానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 20-01-2025
వి.కాశయ్య, బిఎస్‌సి, బిఇడి, ఎల్ఎల్‌బి
డిహెచ్‌ఆర్ తరపు అడ్వకేట్
మార్కాపురం.

శ్రీయుత గౌరవ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఖమ్మం
ఐ.పి. నెం. 2/2023

బిట్వీన్ :
దొడ్ల లింగయ్య ....పిటిషనర్
మరియు
దండా సరిత .... రెస్పాండెంట్

పబ్లిక్ నోటీస్/ సమన్లు

రెస్పాండెంట్ నెం.11 : గోకవరపు విజయపాల్, తండ్రి : పాపయ్య, వయస్సు : 64 సం.లు, వృత్తి : వ్యాపారం, నివాసం : ఇ.నెం. 1-24-1, రాఘవపురం మెయిన్ రోడ్, ద్వారకాతిరుమల మండలం, పశ్చిమగోదావరి జిల్లా. ఎ.పి.

ఇందుమూలముగా పై పేరు వారికి తెలియ జేయునది ఏమనగా! మీపై దొడ్ల లింగయ్య, తండ్రి : పాపయ్య, నివాసం : ఇ.నెం. 15-20-309/417, యుపిహెచ్ కాలనీ, ఖమ్మం సిటి గారు మీపైన ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, ఖమ్మం కోర్టు నందు Insolvancy Petition (I.P) కేసు వేసినారు.ఇట్టి కేసులో మీరు ప్రతివాదిగా ఉన్నారు. మీరు కోర్టు నుండి వచ్చిన సమన్లు తీసుకోకుండా కాలయా పన చేసినా కారణంగా గౌరవ కోర్టు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియపరచడం జరిగింది. కావున మీరు **ది. 29-01-2025న ఉ.గం. 10.30 ని॥లకు** మీరు స్వయంగా గానీ మీ న్యాయవాది ద్వారా గాని కోర్టుకు హాజరు కాగలరు. లేని యెడల కోర్టు వారు మీపై తీసుకునే చర్యలకు మీరే బాధ్యులు.

//కోర్టు వారి అనుమతితో//
వై. రవికుమార్
న్యాయవాది, ఖమ్మం.
సెల్ : 7013030765

మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S.No.461/2020

బిట్వీన్:
బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆలమూరు బ్రాంచి ...వాది
మరియు
తొంటా వెంకటరాజు మరియొకరు ...ప్రతివాదులు
To.
Defendant No.1: Thonta Venkata Raju, S/o.Satyavenkata Prasad, H/M, A.a.49 Yrs, Agriculture, Palakollu Town & Mandal, W.G., A.P.
Defendant No.2: Pajjuri Ramesh, S/o.Malleswara Rao, A.a.39 Yrs, H/M, Agriculture, D.No.19/5/11, Bangaruvari Cheruvu Gattu, Palakollu, Palakollu (M), W.G., A.P.

పై నంబరు దావాలో ప్రతివాదులయిన మీరు కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.**19.03.2025**వ తేదీకి వాయిదా వేసినారు. కావునా ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు శ్రీ పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
CH.Durga Poornima
Advocate, Eluru. Cell:7386441140

పది విద్యార్థులకు విజయకేతనం పుస్తకాలు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

శనివారపుపేట జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు విజయకేతనం 2024-25 పుస్తకాలను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాద్ శుక్రవారం పంపిణీ చేశారు.

మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S.No.491/2020

బిట్వీన్:
బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆలమూరు బ్రాంచి ...వాది
మరియు
తొంటా గోపాలక్రిష్ణ మరియొకరు ...ప్రతివాదులు
To.
Defendant No.1: Thonta Gopala Krishna, W/o.Veeraraghavulu, H/M, A.a. 46 Yrs, Agriculture, Gaggiparru (V), Elamanchili Mandal, W.G., A.P.
Defendant No.2: Vemula Chiranjeevi, S/o.Suranna, H/M, 61 Yrs, Agriculture, Sambhunipeta, Palakollu, Palakollu (M), W.G., A.P.

పై నంబరు దావాలో ప్రతివాదులయిన మీరు కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.**19.03.2025**వ తేదీకి వాయిదా వేసినారు. కావునా ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు శ్రీ పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
CH.Durga Poornima
Advocate, Eluru. Cell:7386441140

మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S.No.482/2020

బిట్వీన్:
బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆలమూరు బ్రాంచి ...వాది
మరియు
వేముల రాజేశ్వరరావు మరియొకరు ...ప్రతివాదులు
To.
Defendant No.1: Vemula Rajeswara Rao, S/o.Venkataratnam, H/M, A.a. 54 Yrs, Agriculture, Gaggiparru (V), Elamanchili Mandal, W.G., A.P.
Defendant No.2: Donga Someswara Rao, S/o.Venkata Rao, H/M, A.a.35 Yrs, Agriculture, Yadla Bazar, Palakollu Town & Mandal, W.G., A.P.

పై నంబరు దావాలో ప్రతివాదులయిన మీరు కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.**19.03.2025**వ తేదీకి వాయిదా వేసినారు. కావునా ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు శ్రీ పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
CH.Durga Poornima
Advocate, Eluru. Cell:7386441140

మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S.No.476/2020

బిట్వీన్:
బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆలమూరు బ్రాంచి ...వాది
మరియు
వెలిగట్ల జానకి మరియొకరు ...ప్రతివాదులు
To.
Defendant No.1: Veligatla Janaki, W/o.Raghavulu, H/FM, A.a. 54 Yrs, Agriculture, Gaggiparru (V), Elamanchili Mandal, W.G., A.P.
Defendant No.2: Vemula Chiranjeevi, S/o.Suranna, H/M, 61 Yrs, Agriculture, Sambhunipeta, Palakollu, Palakollu (M), W.G., A.P.

పై నంబరు దావాలో ప్రతివాదులయిన మీరు కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.**10.01.2025**వ తేదీకి వాయిదా వేసినారు. కావునా ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు శ్రీ పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
CH.Durga Poornima
Advocate, Eluru. Cell:7386441140

బహిరంగ ప్రకటన

ప.గో.జిల్లా, పాలకొల్లు పట్టణం, పాలకొల్లు బ్రాడీపేటకు చెందిన గుబ్బల పార్థసారథి S/o.సత్యనారాయణ గారు మాకు యిచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా.. మా క్లయింటు ది.**20-11-2024**న పెనుమదం గ్రామం నుండి పాలకొల్లు వస్తుండగా తన మోటార్‌సైకిల్‌లో పెట్టుకున్న కాగితములు ఉన్న కవరు పడిపోయినది. కవరులో ఉన్న కాగితాలు వివరములు :
1.0012209550 నెంబరు గల 100/- ఖాళీ NJ స్టాంపు పేపరు సంతకం చేసి ఉన్నది.
2.0012209551 నెంబరు గల 100/- ఖాళీ NJ స్టాంపు పేపరు సంతకం చేసి ఉన్నది.
3.8282 నెంబరు గల 22/5/2024 తేది 10/- ఖాళీ NJ స్టాంపు పేపరు సంతకం చేసి ఉన్నది.
4.8283 నెంబరు గల 22/5/2024 తేది 10/- ఖాళీ NJ స్టాంపు పేపరు సంతకం చేసి ఉన్నది.
5.781431 నెంబరు గల SBI, Palakol బ్యాంకు ఖాళీ చెక్కు సంతకం చేసి ఉన్నది.
6.781465 నెంబరు గల SBI, Palakol బ్యాంకు ఖాళీ చెక్కు సంతకం చేసి ఉన్నది.
7.రెండు ఖాళీ ప్రాంశరీనోట్లు - సంతకం చేసి ఉన్నవి.
8.Ap 23396783680794v- 100/- stamp
9. Ap 23397779475837v- 100/- stamp
10. Ap 23295646818872v 50/- stamp
11. Ap23258772065490v 50/- stamp

పై కాగితాలు గల కవరు, మరికొన్ని విలువైన పత్రాలు గల కవరు మా క్లయింటు తన స్నేహితుని వద్ద బాకి తీర్చివేసి తెచ్చుకొనుచుండగా కవరుతో సహా మోటార్‌సైకిల్ వేగంలో పడిపోయినవి. దొరికిన వారు మా క్లయింటు ఫోన్ నెంబరు 9441429824 గాని, ఈ క్రింది న్యాయవాది నెంబరుకు గాని తెలుపగలరు. అందజేసిన వార్కి మంచి బహుమతి ఇవ్వబడుతుంది. మా క్లయింటు పోగొట్టుకున్న కాగితములు ఎవరైన Miss use చేసిన యెడల మా క్లయింటుతీసుకునే సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

పాలకొల్లు **అప్పారి హరిబాబు**
ది.28-11-2024 న్యాయవాది, రాజోలు.